


దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 21 డిసెంబర్ 2024 | పేజీలు 8





# ప్రజాప్రయోజనాల.. స్థలాలు పరాధీనం

- బౌరంపేట్ “లహరీ గ్రీన్‌పార్క్” లేఅవుట్‌లో 2314 గజాల స్థలాన్ని విక్రయించిన అక్రమార్కులు..
- ఆధారాలతో దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్..
- చెవిటోడి ముందు శంఖం ఊదినా ప్రయోజనం శూన్యం అన్నట్టు వ్యవహరిస్తున్న కమిషనర్..



- లేఅవుట్‌లో ప్రజాఅవసరాల స్థలాల విక్రయాలు..!నేతలు, అధికారులకి ప్రత్యేక దందా..?
- ముడుపులకే ప్రాధాన్యత.. ధనార్జనే ధ్యేయంగా పలుకుబడితో విధుల నిర్వహణ..!!
- చట్టాలను కాలరాస్తూ.. నిబంధనలకు తిలోదకాలు.. సైట్ చూడకుండానే పర్మిషన్‌లు ఇస్తున్న వైనం..?
- బౌరంపేట్ గ్రామంలో 99.825 ఎకరాల విస్తీర్ణంలో లహరి గ్రీన్‌పార్క్ లేఅవుట్..
- వెంచర్ నిర్వాహకులే లేఅవుట్‌లోని ప్రజా ప్రయోజనాలు విక్రయించిన వైనం..
- కొనుగోలు చేసిన వ్యక్తులకి “హెచ్ఎండిఏ” నుండి నిర్మాణ అనుమతులు మంజూరు..
- మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులకి ముడుపులు చెల్లిస్తే..! సైట్ వెరిఫికేషన్ కూడా ఉండదు..!





-2లో

నిర్మాణ అనుమతుల జారీలో సంబంధిత మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని స్పష్టమవుతుంది.. ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. లేఅవుట్‌ల లోని పార్కు స్థలాలు, ప్రజాప్రయోజనాల స్థలాలు బహిరంగంగానే క్రయ విక్రయాలు జరుపుతున్నారు.. ప్రజల ఆస్తులను కొల్లగొట్టే ఈ దోపిడీ దొంగలకు తోడుగా..! చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు లంచాలకు అలవాటు పడి ధనార్జనే ధ్యేయంగా “తిలాపాపం తలాపిడికెడు” అన్న చందంగా పంచుకు తింటున్నారు.. పత్రికల్లో వార్తలు వచ్చినా లెక్కచేయకుండా..!! ప్రశ్నించే పై అధికారులకు సైతం వాటాలు పంపించి నోర్లు మూయిస్తున్నారని వినికిడి.. మేడ్చల్ జిల్లాలో లోకల్‌బాడీ వ్యవస్థ ఉందా లేదా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.. పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగిన చందంగా మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు వ్యవహరిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 20:

# మాజీ భార్య, పిల్లలను చంపిన కేసు.. దోషికి నాంపల్లి కోర్టు మరణశిక్ష





హైదరాబాద్ పెన్ పవర్: మాజీ భార్య, ఆమె రెండో భరత్, కొడుకుపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో వ్యక్తికి మరణశిక్ష విధించింది నాంపల్లి కోర్టు. నిందితుడు రాగుల సాయి మరణశిక్ష, అతనికి సహకరించిన స్నేహితుడు రాహుల్ కి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2022లో హైదరాబాద్ లోని నారాయణగూడకు చెందిన రాగుల సాయి..తన గర్భిణీ అయిన మాజీ భార్య, కుమారుడు, ఆమెతో సహజీవనం చేస్తున్న నాగరాజును

-2లో


# ఇంటికెళ్లాక వాళ్ల మామ చేతుల్లో హరీశ్‌కు కొరడా దెబ్బలు తప్పవ్

హైదరాబాద్ పెన్ పవర్:అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ రావుపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంటికెళ్లాక హరీశ్ ను వాళ్ల మామ కొరడాతో కొడతారని అన్నారు. ఓఆర్ఆర్ పై విచారణ..ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంలో. విచారణ కోరి నువ్వే కేటీఆర్ ను ఇరికించావని హరీష్ కు కొరడా దెబ్బలు

-2లో



# ప్రజాప్రయోజనాల.. స్థలాలు పరాధీనం..



OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY TS-bPASS

APPROVAL FOR BUILDING CONSTRUCTION

Application No. : 002473/BP/HMDA/0501/MED/2023 Date : 17 April, 2023

Application Date :04 March, 2023

To
The Municipal Commissioner,
Dundigal Municipality / Municipal Corporation,
DundigalGandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

Sir,

Sub: HMDA- Plg.Dept - Approval for Construction of Proposed Institutional consisting of 1 Cellar + 1 Ground + 2 upper floors in plot nos. 865A,865B,866A,866B,867 & 868 situated at Survey No. 541,542,543,544,545,546,547,548,554,555 & 560 of Bowrampet Village, DundigalGandimaisamma Mandal, Medchal-Malkajgiri District to an extent of 2,314.16 Sq. Mt. belonging to Sri P.J.Reddy - Technical Approval Accorded - Reg.

Ref: 1. Application number 002473/BP/HMDA/0501/MED/2023, Date: 04/03/2023
2. This office DC letter addressed to the applicant, Date 27 March, 2023

With reference to your application cited for technical approval of Residential Bldg/Apartment in plot Nos. 865A,865B,866A,866B,867 & 868 in Sy.No. 541,542,543,544,545,546,547,548,554,555 & 560 of Bowrampet Village, Dundigal Muncipality Mandal, Medchal-Malkajgiri District belonging to Sri P.J.Reddy to an extent of 2,314.16 Sq.Mtr. has been examined with reference to the notified/ sanctioned master plan, zoning regulations and stipulated building rules and technical approval is hereby accorded vide

I. Technical approval No. : 002473/BP/HMDA/0501/MED/2023, Date : 17 April, 2023
II. Name of the Owner and Applicant Address:
Sri P.J.Reddy
H.no.8-3-228, Flat no.304, Yousufguda 4th Floor, Dhruva-1, Sreenivasa Village Apartment.


| Proposed Building | Number of the Block | No. of Floors | Built up Area | Height of the building |
|---|---|---|---|---|
| Institutional | 1 | 1 Cellar + 1 Ground + 2 upper floors | 4537.24 | 11.88 |

Applicant has paid all required Fees and charges pertaining to HMDA and Municipal Corporation/Municipality.
The applicant has executed simple mortgage of 10% of built up area in favor of MC, HMDA as per rule 25 (d) of G.O. Ms.No. 168 Dt: 07.04.2012. The same is executed at Sub-Register QUTHBULLAPUR , vide Doc No. 8843/2023 & 8844/2023 , Dt: 04 April, 2023 at joint Sub-Registrar. The mortgage details are as follows:

| Block | Proposed Built-up Area | Required 10% Mortgage area | Provided Mortgage area(In Sq.mts) | Total Built up Area (In Sq.mts) |
|---|---|---|---|---|
| PROPOSED (SCHOOL | 4,537.24 | 453.72 | 462.68 | 4,537.24 |
| Total | 4,537.24 | 453.72 | 462.68 | 4,537.24 |

The Building Permission is sanctioned subject to following conditions:
GENERAL CONDITIONS FOR COMPLIANCE: -

The building plans shall be sanctioned and released by the Municipal Corporation/Municipality.





- మొదటి పేజీ తరువాయి

బౌరంపేట్ గ్రామం లహరి గ్రీన్‌పార్క్ లేఔట్‌లోని ప్రజాప్రయోజనాల స్థలం 2314 గజాల కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణకు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు.. ఎమినిటీస్ స్థలాన్ని వెంచర్ నిర్వాహకులు అక్రమంగా అమ్మకున్నారని..!కొనుగోలు దారులు హెచ్ఎండిఏ నుంచి అనుమతి తెచ్చుకొని స్కూలు నిర్మిస్తున్నా మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.. సంబంధిత ఎమినిటీస్ స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని, నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఎమినిటీస్ స్థలం కాలనీ అవసరాలకు వినియోగించాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని సతీష్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆకులి సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 541, 542, 543, 544, 545, 546, 547, 548, 554, 555, 561లో ప్లాట్ నెంబర్స్ 865%ూ, 865దీ, 866ూ, 866దీ%, 867 అండ్ 868 బౌరంపేట్ గ్రామంలో "లహరి గ్రీన్‌పార్క్" లేఅఔట్ 99.825 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.. లేఅవుట్‌లో ఓపెన్ స్పేస్ ఏరియా 8.181 ఎకరాలు కాగా.. కమర్షియల్ ఏరియా 2.397 ఎకరాలు.. ఎమినిటీ స్థలం 0.572(2768) రోడ్డు 28.527 ఎకరాలు, మిగిలిన 60.148 ప్లాటింగ్ ఏరియాగా చేశారని అన్నారు.. 865 ప్లాట్లతో లహరి గ్రీన్ పార్క్ వెంచర్ నిర్వాహకులు హరిబాబుతో పాటు మరికొందరు ఉన్నారు..

## పూర్తి ఆధారాలతో దుండిగల్ కమిషనర్‌కి ఫిర్యాదు..

బౌరంపేట్ "లహరి గ్రీన్‌పార్క్ వెంచర్ సంబంధించిన పూర్తి వివరాలు గ్రామ పంచాయతీకి, హెచ్ఎండిఏకి ఎప్పుడో అప్పగించారని.. అయినప్పటికీ ఒక్కసారి ప్లాట్‌లు వేసిన తర్వాత లహరి గ్రీన్ పార్క్ సంబంధించిన ఓపెన్ స్పేస్ కమర్షియల్ ఏరియా కి సంబంధించిన అమ్మకాలు,అభివృద్ధి గాని, లీజుకి ఇవ్వడం గాని పూర్తిగా అసోసియేషన్‌కి మాత్రమే అధికారం ఉంటుందని అన్నారు.. కానీ విచిత్రమైన విషయం ఏమిటంటే లహరి గ్రీన్ పార్క్ వెంచర్ వేసిన హరిబాబు, మిగతా 11 మంది లహరీ గ్రీన్ పార్క్ కు చెందిన ఎమినిటీస్ స్థలం 2,314 గజాల స్థలం ప్రైవేట్ వ్యక్తులకి అమ్మడమే కాకుండా ఇటీవల కాలంలో కొనుగోలు చేసిన వ్యక్తులు కాలనీకి చెందిన ఎమినిటీ స్థలంలో హెచ్ఎండిఎ నుంచి స్కూలు నిర్మాణం కోసం అనుమతులు పొందటం విశేషం.. (Appl no.002473/BP/HMDA/0501/MED/2023) తీసుకోవడం జరిగింది. లాహోరీ గ్రీన్ పార్క్ వెంచర్ వేసిన హరిబాబు మిగతా 11 మంది కాలనీ అసోసియేషన్‌కి చెందాల్సిన కొన్ని పార్కులు, కమర్షియల్ స్థలాలు నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపినట్లు తెలిపారు.. లాహోరీ గ్రీన్ పార్క్ సంబంధించి పార్కులు కమర్షియల్ ల్యాండ్స్ ఎమినిటీ స్థలాలపై గతంలోనూ పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్ తెలిపారు.. గతంలో ఫిర్యాదు అనంతరం దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ మొక్కుబడి చర్యల్లో భాగంగా..! తూతూ మంత్రంగా కొన్ని పార్క్ స్థలాల్లో బోర్డులు పెట్టించడం జరిగిందని..! కానీ, పార్కు విస్తీర్ణం మొత్తం శుభ్రం చేసి ఫెన్సింగ్ వేయకుండానే కొన్ని పార్క్ స్థలాలు, కమర్షియల్ స్థలాల్లో భవనాలు వచ్చిన వాటిపై చర్యలు తీసుకోకుండా సహకరించడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు.. కావున తక్షణమే లహరీ గ్రీన్ పార్క్ సంబంధించిన ఓపెన్ స్థలాలు, పార్కులు, ఎమినిటీ స్థలాలు కమర్షియల్ స్థలాలపై పూర్తి స్థాయిలో సర్వే చేసి, అక్రమ నిర్మాణాలను తొలగించి,సంబంధిత స్థలాలను కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీసరి కృష్ణారెడ్డి, సువాసిని శక్తి, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికెళ్లాక వాళ్ల మామ చేతుల్లో
# హరీశ్‌కు కొరడా దెబ్బలు తప్పవ్

- మొదటి పేజీ తరువాయి

పడతాయి.. ఇంటిదగ్గర హరీష్ కు కొరడా దెబ్బలు కామనే. హరీష్ తన నిజాయితీ నిరూపించుకోవడానికి అప్పుడప్పుడు ఇలాంటి చొక్కాలు చించుకునే పని చేస్తుంటారని రేవంత్ అన్నారు. అసెంబ్లీలో మార్షల్స్ ను తోసుకుంటూ హరీశ్ స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.. భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ .. సభలో గందరగోళ పరిస్థితులు ఉన్నపుడు కమ్యూనిస్టులు, ఎంఐఎం సభ్యులు సమన్వయం చేస్తుంటారు.. గతంలో టీడీపీ ఉన్నపుడు.. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు కూడా సమన్వయం చేసేవారు. కీలకమైన సలహాలు, సూచనలు చేస్తుంటారు. కానీ ఇవాళ వారు చెప్పినా కూడా వినడం లేదు. సభను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇలా చేసినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడారు.. పార్లమెంటులో ఓడారు..తర్వాత హైదరాబాద్ కోల్పోయారు.. కొన్నాళ్లుంటే మెదక్ కూడా కోల్పోయే పరిస్థితి వస్తదేమో అని రేవంత్ విమర్శించారు.

## మాజీ భార్య, పిల్లలను చంపిన కేసు..దోషికి నాంపల్లి కోర్టు మరణశిక్ష

- మొదటి పేజీ తరువాయి

పెట్రోల్ పోసి నిప్పింటించాడు. ఈ ఘటనలో గర్భంలో ఉన్న శిశువుతో సహా నలుగురు మృతిచెందారు.

ఈ కేసులో శుక్రవారం (డిసెంబర్ 20) విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు.. రాగుసాయి, అతని స్నేహితుడు రాహుల్ ని దోషులుగా తేల్చింది. రాగుసాయికి మరణశిక్ష, రాహుల్ కు యావజ్జీవ కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమాని విధిస్తూ తీర్పునిచ్చింది. నారాయణగూడకు చెందిన రాగుల సాయి, ఆర్తి భార్యభర్తలు..వారికి కొడుకు విష్ణు ఉన్నాడు. సాయి, ఆర్తి మధ్య గత కొంత కాలంగా గొడవల కారణంగా ఇద్దరు విడాకులు తీసుకొని విడిపోయారు. విడాకులు తీసుకున్న ఆర్తి, కొడుకుతో కలిసి వేరుగా ఉంటున్న క్రమంలో సాయి స్నేహితుడైన నాగరాజును రెండో వివాహం చేసుకుంది.అయితే నాగరాజు తన భార్య అయిన ఆర్తిని..సాయి చెల్లి అని పిలువాలని అనడంతో ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. దీంతో సాయి మరో స్నేహితుడైన రాహుల్ తో కలిసి ఆర్తిని, నాగరాజు హత్య చేసేందుకు ప్లాన్ చేశారు.. గర్భంతో ఉన్న ఆర్తి, నాగరాజు, కొడుకు విష్ణుపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో నలుగురు చనిపోయారు. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేపింది.

ఈ ఘటనపై నారాయణ గూడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు నాంపల్లి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసును మొదటి ప్రాధాన్యతగా తీసుకున్న నాంపల్లిక్రిమినల్ కోర్టు జడ్జి వినోద్ కుమార్ సంచలన తీర్పును వెల్లడించారు. రాగుల సాయికి మరణశిక్ష, అతని స్నేహితుడు రాహుల్ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

# ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బిగ్ ట్విస్ట్.. ఈడీ కూడా ఎంట్రీ ఇచ్చింది..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ ఏసీబీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లేఖ రాశారు. కేటీఆర్ పై నమోదైన కేసు వివరాలను ఇవ్వాలని ఏసీబీని ఈడీ కోరింది. కేటీఆర్ పై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీతో పాటు హెచ్ఎండీఏ అకౌంట్ నుంచి నగదు బదిలీకి సంబంధించి ఈడీ వివరాలు కోరింది. దాన కిషోర్ కాపీ కూడా పంపాలని ఈడీని కోరింది. ఎంత మొత్తం బదిలీ చేశారో, ఏఏ తేదీల్లో నగదు బదిలీ జరిగిందో పూర్తి వివరాలను ఇవ్వాలని ఏసీబీకి ఈడీ స్పష్టం చేసింది. రెగ్యులర్ ప్రాసెస్ లో భాగంగానే ఈడీ అధికారులు ఆరా తీసినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణుల్లో, నేతల్లో ఆందోళన అంతకంతకూ పెరిగిపోతుంది. ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు చెల్లింపులు జరిగాయని ఆరోపణలు న్నాయి. ఆర్బీఐకి సమాచారం లేకుండా విదేశాలకు రూ. 45.71 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసినందుకు హెచ్ఎండీఏకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ రూ.8 కోట్ల 6 లక్షల 75 వేల 404 ఫైన్ వేసింది. దీంతో పాటు వివిధ ఫీజుల రూపంలో ఫెడరేషన్ఇంటర్నేషనల్ ఆటోమొబైల్, ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియాకు మరో రూ.కోటి 10 లక్షల 51 వేల 14 ను హెచ్ఎండీఏ చెల్లించింది. ఇట్ల




ఫార్ములా ఈ రేస్ సీజన్ 10 కోసం మొత్తంగా రూ.54 కోట్ల 88 లక్షల 87 వేల 43ను హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. హెచ్ఎండీఏ రూల్స్‌ప్రకారం రూ. 10 కోట్ల కంటే ఎక్కువ చెల్లింపులు చేయాలంటే ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరి. కానీ.. నాడు ఈ నిబంధనలేవీ పట్టించుకోలేదు. హెచ్ఎండీఏ బోర్డు నిధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి జనవరి 6న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు మెమో జారీ చేసింది. దీనికి వివరణ ఇస్తూ జనవరి 24న ఆయన సీఎస్‌కు ఎక్స్‌ప్లనేషన్ లెటర్ రాశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎక్స్ నెక్స్ట్ జెన్ సహా ఎంఏయూడీ ఒప్పందాలు, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసిన వివరాలను వెల్లడించారు. అప్పటి మున్సిపల్ మినిస్టర్ కేటీఆర్ ఆదేశాల మేరకే హెచ్ఎండీఏ బోర్డు నిధులను ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు చెల్లించినట్లు వివరించారు. అక్టోబర్ 18న ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో రంగంలోకి దిగిన ఏసీబీ.. అవినీతికి సంబంధించి పక్కా ఆధారాలు సేకరించింది.

# మహిళా మంత్రిపై ఇంత పచ్చి బూతులా..
# కర్ణాటకలో బీజేపీ ఎమ్మెల్సీ అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** శాసన మండలి అంటే రాష్ట్రంలో పెద్దల సభ.. అత్యంత గౌరవప్రదమైన వ్యక్తులు, వివిధ రంగాలలో సేవలు చేసిన మేధావులు ఉండే చోటు. అలాంటి పెద్దల సభలోనే ఒక మహిళకు అవమానం జరగటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అది కూడా ఒక మహిళా మంత్రికి అవమానం జరగటం కర్ణాటక రాజకీయాల్లో ఇప్పుడు సంచనలంగా మారింది. కర్ణాటకలో ఈ అంశంపై ఒకవైపు కాంగ్రెస్, మరోవైప బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు దిగే వరకు వెళ్లింది. కర్ణాటక మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ కు శాసన మండలిలో ఘోర అవమానం జరిగింది. బీజేపీ ఎమ్మెల్సీ సిటి రవి ఆమెను అనకూడని మాట పదే పదే అనడం వివాదానికి దారితీసింది. చెప్పడానికి కూడా ఇబ్బందికరమైన బూతు పదంతో మంత్రిని బీజేపీ ఎమ్మెల్సీ తిట్టినట్లు ఆమె మండలి చైర్మన్ కు ఫిర్యాదు చేశారు.

పార్లమెంటులో అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం కర్ణాటక శాసన మండలిలో ఆందోళన నిర్వహించారు. సభ్యుల ఆందోళనతో సభను చైర్మన్ పది నిమిషాలు వాయిదా వేశారు. అదే సమయంలో రాహుల్ గాంధీని బూతులు తిడుతున్నట్లు



గమనించిన మంత్రి హెబ్బాల్కర్.. అలాంటి మాటలు మాట్లాడటం తగదని వారించారట. దాంతో ఘోరమైన బూతు పదాన్ని వాడి అవమాన పరిచినట్లు మంత్రి హెబ్బాల్కర్ తెలిపారు. అతని బూతులకు ఏం మాట్లాడాలో.. ఎలా స్పందించాలో కూడా తనకు అర్థం కాలేదని మంత్రి వాపోయారు. మహిళ, అందులో మంత్రి అని చూడకుండా ఘోరంగా అవమానించాడని ఆమె మిగతా సభ్యుల సమక్షంలో కన్నీళ్లు పెట్టుకున్నారు. చైర్మన్ కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారట. అయితే దీనిపై రవిని ప్రశ్నించగా తనపై కుట్ర పూరితంగా ఫిర్యాదు చేశారని అన్నారు. తనను కేసులో ఇరికించాలని, అరెస్టు చేయాలని కుట్ర పన్నారని రవి ఆరోపించారు. తను బూతు మాటలు మాట్లాడలేదని కావాలంటే చెక్ చేసుకొమ్మని కోరారు. అయితే సభ రికార్డులను చెక్ చేయగా.. సభ వాయిదా పడిన సమయంలో రికార్డింగు కూడా ఆపేసి ఉండటంతో రవి ఏం మాట్లాడారో తెలియలేదు. అయితే రవి దాదాపు పది సార్లు ఆ మాట వాడారని, తాము విన్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీలు చైర్మన్ కు ఫిర్యాదు చేశారు.

ఈ వివాదంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ ఎమ్మెల్సీ రవి తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లు తన వద్దకు వచ్చిందని, విచారణ జరిపిస్తామని తెలిపారు.

సి.టి.రవిపై బీఎన్ఎస్ సెక్షన్లు 75 (లైంగిక వేధింపులు), 79 (మాటలతో మహిళ గౌరవానికి భంగం కలిగించడం) కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## మనిషా మృగమా : భార్యను అత్యంత కిరాతకంగా వేధించి చంపిన భర్త




**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట్ లో దారుణం జరిగింది. మానవత్వం మరచి అతి క్రూరంగా కట్టుకున్న భార్యను హతమార్చాడు ఓ కసాయి భర్త. పిల్లలు ఏమైపోతారోననే కనీస ఆలోచన కూడా లేకుండా అతి కిరాతకంగా చంపేశాడు ఓ సైకో తాగుబోతు భర్త. వివరాల్లోకి వెళ్తే.. కోకాపేట్ లో నివసిస్తున్న ముత్యాలు తన భార్య సునీతను గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో భార్యను చంపి బయటి నుండి తలుపులు వేశాడు హంతకుడు. ఆ తర్వాత తన భార్య ను చంపానంటూ కాలనీ వాసులకు చెప్పి.. నార్సింగి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. తాగుడుకు బానిసైన ముత్యాలు భార్యపై అనుమానంతో తరచూ వేధిస్తుండేవాడు. డబ్బులు కావాలంటూ తరచూ గొడవ పడేవాడు. తప్పతాగి వచ్చి రాత్రుల్లో భార్యపై దాడికి దిగేవాడు. నాలుగు నెలల క్రితం భార్య మర్మాంగాలలో కీర దోసకాయ పెట్టిన అత్యంత రాక్షసంగా, కిరాతకంగా వ్యవహరించాడు. అలాగే 6 నెలల క్రితం పాశవికంగా దాడి చేయడంతో సునీత ఆసుపత్రి పాలైనట్లు స్థానికులు తెలిపారు. దాడి చేసిన ప్రతీసారి విషయం బయటకు పొక్క కుండా జాగ్రత్త పడేవాడు సైకో భర్త. ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బెదిరించేవాడు. ఎప్పటికైనా నీ ప్రాణాలు తీస్తానంటూ వార్నింగ్ ఇచ్చేవాడు. చివరికి అన్నంతపని చేశాడు ఈ కసాయి భర్త. శుక్రవారం భార్యను హత్యచేసి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే సైకో ముత్యాలుకు సునీత రెండవ భార్య. వేధింపులు భరించలేక మొదటి భార్య ముత్యాలును వదిలి పారిపోయింది. రెండో భార్య సునీత పిల్లల కోసం ముత్యాలు అగాయిత్యాలను భరిస్తూ వచ్చినప్పటికీ.. చివరికి కసాయి చేతిలో దారుణంగా హత్యకు గురై చనిపోయింది.

## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే రచ్చ చూడండీ..! :మార్షల్స్ ను తోసుకుంటూ.. పేపర్లు చింపుతూ.. పోడియం వైపు..

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీలో రభస.. సభ జరుగుతున్న సమయం లో.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు.




ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశంపై చర్చ జరపాలంటూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రచ్చరచ్చ చేశారు. సీట్లలో కూర్చోకుండా.. ప్లేకార్డులతో నిరసనకు దిగారు. స్పీకర్ ఎంత సర్దిచెప్పినా వినకుండా.. నిబంధనలకు విరుద్ధంగా పోడియం వైపు దూసుకొచ్చారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు. హరీశ్ రావు ఆధ్వర్యంలో.. ఎమ్మెల్యేలు పోడియం వైపు వెళుతుంటే.. సభలోని మార్షల్స్ అడ్డుకున్నారు. అయినా వినకుండా.. బలంగా తోసుకొచ్చారు. ఈ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మార్షల్స్ మధ్య తోపులాట జరిగింది. మార్షల్స్ నెట్టేస్తూ.. పోడియం దగ్గరకు చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. పేపర్లు చింపి గాల్లోకి ఎగరేశారు.

## ఇలా చేస్తే చాలు.. శీతాకాలంలో విటమిన్-డీ పుష్కలంగా లభ్యం



హైదరాబాద్ పెన్ పవర్:శీతాకాలంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవడం సహజం. అయితే, ఈ అత్యల్ప ఉష్ణోగ్రతల పరిస్థితులు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంటాయి. శరీరంలో అంతర్గతంగా అవసరమైన ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం, రక్త ప్రసరణ మందగించడం, ఎముకల నొప్పులు, జుట్టు రాలడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే, ఆహారంలో చిన్నపాటి మార్పు చేసుకుంటే చాలా సమస్యలను అధిగమించవచ్చు. చలికాలంలో ప్రతిరోజూ 2 గుడ్లు తింటే చక్కటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లలో అధిక ప్రోటీన్లు, ఒమేగా-3తో పాటు కొన్ని విటమిన్లు లభిస్తాయని, ఇవి శీతాకాలంలో వచ్చే అనేక సమస్యలను దూరం చేస్తాయని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా గుడ్ల ద్వారా పుష్కలంగా లభించే విటమిన్-డీ ఎముకలు, మెదడు కణాల పనితీరును మెరుగుపరచడంలో చక్కగా ఉపయోగపడుతుంది. మనం తినే గుడ్లు శరీరంలో కొలెస్ట్రాల్‌గా మారి నిల్వ అవుతాయి. దాని నుంచి శరీరం విటమిన్-డీని ఉత్పత్తి చేసుకుంటుందని వైద్యులు చెబుతున్నారు. బరువు తగ్గడలకు కూడా గుడ్లు బాగా ఉపయోగపడతాయి. అధిక ప్రోటీన్ల కారణంగా కడుపు నిండుగా ఉంటుంది. ఫలితంగా తీసుకునే ఆహారం తగ్గుతుందని అంటున్నారు. హార్మోన్ల పనితీరును కూడా సమతుల్యం చేస్తుంది. తద్వారా శరీర బరువు తగ్గడలో గుడ్లు బాగా దోహదపడతాయని వైద్యులు సలహా ఇస్తున్నారు. గుడ్లలో పుష్కలంగా లభించే విటమిన్-డీ, జింక్ పదార్థాలు ఎముకలు గట్టిపడడానికి ఉపయోగపడతాయి. కాబట్టి, రోజు రెండు గుడ్లు తింటే చలికాలంలో కీళ్ల నొప్పుల వంటి ఎముకల సమస్యలను నివారిస్తుందని చెబుతున్నారు. ఇక, గుడ్లలో లభించే విటమిన్-బీ జుట్టు రాలే సమస్యను కూడా తగ్గిస్తుంది. చర్మం, గోళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్-బీ ఉపయోగపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

## బీజేపీ కార్యాలయం ముట్టడికి మహిళా కాంగ్రెస్ యత్నం

హైదరాబాద్ పెన్ పవర్:అంబేద్కర్ విగ్రహం నుండి నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి మహిళ కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు తదితరులు రోడ్డుపై బైఠాయించారు. మహిళ కాంగ్రెస్ నాయకులకు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన నాయకులను అరెస్ట్ చేసారు.

## వేములవాడలో కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

హైదరాబాద్ పెన్ పవర్: వేములవాడలో కోనోకార్పస్ చెట్లను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు డిమాండ్ చేశారు.వేములవాడ ఫస్ట్ బైపాస్ రోడ్ లో కోనోకార్పస్ చెట్లు ఏపుగా పెరిగి ప్రజా ఆరోగ్యానికి ఇబ్బందికరంగా ఉన్నాయని,గతంలోనే వేములవాడ మున్సిపల్ కమిషనర్ లెటర్ ఇవ్వడం జరిగిందని కానీ తొలగించలేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఇదే విషయమై వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడావిజ్ఞాపన చేయడం జరిగిందని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా హానికరమైన చెట్లని డబ్ల్యూహెచ్వో సైతం ఈ చెట్లను నిషేధించింది అని,కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీటిని హరితహారంలో భాగంగా పెట్టి ప్రజల ప్రాణాలతోచెలగాటం ఆడారని అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఆకుల.ఆంజనేయులు,బొడిగె మల్లవ్వ,వావిలాల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ నది నీటిని ముట్టుకున్నారా... పుణ్యం రాకపోగా... పాపాలు రెట్టింపవుతాయి..స్నానం చేస్తే అంతే సంగతులు..




హైదరాబాద్ పెన్ పవర్:విహార యాత్రలు వెళుతుంటే... ఎక్కడైనా నది కనపడితే చాలు.. వెంటనే వాహనం ఆపి స్నానం చేస్తాం.. మరికొందరు దీపాలు వదులుతారు.. ఇంకొందరు తర్పణాలు వదులుతారు, ఇలా భారతదేశంలో చాలా పుణ్య నదులు ఉన్నాయి. కాని బీహార్.. ఉత్తర ప్రదేశ్ లలో ప్రవహించే ఓ నది నీటిని తాకితే పుణ్యం రాదట.. ఇంకా పాపాలు కూడా రెట్టింపవుతాయట.. ఇంతకూ ఆ నది పేరేంటి.. అదెక్కడ ఉంది..

ఏ ప్రాణి జీవించాలన్నా నదులే ఆధారం. అందుకనే అవి పూజించే విధంగా.. కృష్ణ, గోదావరి, గంగా ఇలా ఏ నదైనాపుణ్యక్షేత్రాల పక్కనే ఉంటాయి. నదుల్లో పుణ్యస్నానం ఆచరించి స్వామి వారి స్నానం ఆచరిస్తారు. నదీ స్నానానికి ఎంతో విశిష్టత ఉందని పురాణాలు చెబుతాయి. కాని మన దేశంలో ఓ నదిని తలవరు.. అందులోని నీటిని తాగరు.. కనీసం కాళ్లు కూడా కడగరు... అంటుకోరు. పురాణాలు తెలిపిన ప్రకారం ఈ నది శాపగ్రస్త నది అంటారు. దీనినే కర్మనాశన నది అని కూడా అంటారు. పురాణాల ప్రకారం హరిశ్చంద్ర రాజు తండ్రి సత్యవ్రతుడు.. ఇతడు చాలా ధైర్యవంతుడు. సత్యవ్రతుని గురువు వశిష్టుడు.. వేద విద్యలు అభ్యసించిన తరువాత.. సత్యవ్రతుడు అతని గురువైన వశిష్టుడిని ఓ వరం కోరాడు. ప్రాణం ఉండగానే స్వర్గలోకానికి వెళ్లాలని ఉందని ఆ కోరికను ఎలాగైనా తీర్చమని ప్రాదేయపడతాడు. అయితే ఆ కోరికను తీర్చడానికివశిష్టుడు నిరాకరించాడు. అప్పుడు వశిష్టుడి పై కోపంతో సత్యవ్రతుడు విశ్వామిత్రుడి వద్దకు వస్తాడు. విశ్వామిత్రుడికి.. వశిష్టుడు అంటే అసూయ, అకారణ శత్రుత్వం కారణంగా.. వశిష్టుడు కాదన్న రాజు సత్యవ్రతుడి కోరికను తీర్చడానికి విశ్వామిత్రుడు అంగీకరించాడు విశ్వామిత్రునికి తపశ్శక్తి చాలా ఎక్కువగా ఉంటుంది. అందువలన సత్యవ్రతునికి కోరికను తీరుస్తానని.. తరువాత వచ్చే పాప పుణ్యాలకు తనకు సంబంధం లేదని ఒప్పందం చేసుకుంటాడు. అప్పుడు విశ్వామిత్రుడు తన తపశ్శక్తి ని ఉపయోగించి సత్యవ్రతుడిని స్వర్గానికి పంపాడు. స్వర్గలోకంలో ఉన్న ఇంద్రుడు సత్యవ్రతుడి రాకను గమనించి...నియమాలకు విరుద్ధంగా స్వర్గలోకానికి ప్రవేశించడంతో ... ఆగ్రహించిన ఇంద్రుడు సత్యవ్రతుడిని భూమిపైకి తోసేశాడు. అప్పుడు తలక్రిందులుగా వస్తున్న సత్యవ్రతుడిని చూసి విశ్వామిత్రుడు తన తపశ్శక్తితో స్వర్గానికి .. భూమికి మధ్యలో ఉండేలా చేస్తాడు. ..ఆకాశంలో తలక్రిందులుగా వేలాడుతున్న సమయంలో అతని నోటి నుండి లాలాజలం వేగంగా కారడం ప్రారంభించింది. ఈ లాలాజలం నది రూపంలో భూమిపై ప్రవహించడం మొదలైంది. వశిష్ఠ మహర్షి రాజును శపించాడని ..అతని లాలాజలం నుంచి ఏర్పడిన నది కనుక కర్మనాశ నది అని .. శాపగ్రస్త నది అని పిలుస్తారు.

ఈ నది నీటిని తాకడం వల్ల పనులు చెడిపోతాయని, మంచి పనులు కూడా మట్టిలో కలిసిపోతాయని నమ్ముతారు. అందుకే ఈ నది నీటిని ప్రజలు ముట్టుకోరు. అలాగే ఏ పని కోసం ఉపయోగించరు. బీహార్, ఉత్తర ప్రదేశ్ లలో ఈ నది ప్రవహిస్తుంది. ఈ నది పేరు కర్మనాశనది. కర్మ అంటే పని .. నాశ అంటే నాశనం అని అర్థం వచ్చే విధంగా ఈ నదిని రెండు పదాల కలయికతో రూపొందించారని పండితులు చెబుతున్నారు. ఈ నదికి సంబంధించి ఆశక్తికరమైన విషయం ఏమిటంటే... ఈ నదికి మునులు శాపం ఉందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. కర్మనాశ నది బీహార్‌లోని కైమూర్ జిల్లాలో ఉద్భవించి.. అక్కడి నుంచి ఉత్తరప్రదేశ్‌లో ప్రవహిస్తుంది.. ఈ నది బీహార్, యుపిలను కూడా విభజిస్తుంది. కర్మనాశ నది ఉత్తరప్రదేశ్‌లోని సోనభద్ర, చందౌలీ, వారణాసి, ఘాజీపూర్ గుండా ప్రవహిస్తుంది.

## ఎన్నికల కోడ్ ఉన్నప్పుడే.. ఫార్ములా ఈ రేసింగ్ అగ్రిమెంట్.. లండన్ కు డబ్బు తరలింపు




హైదరాబాద్ పెన్ పవర్:ఫార్ములా ఈ రేస్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి..ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు లండన్ కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ రేసు అగ్రిమెంట్‌లో భాగంగా 2023 ఫిబ్రవరిలో 9 సీజన్ ముగియడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 10న సీజన్ 10 నిర్వహించాల్సి ఉంది. ఈ క్రమంలో వివిధ కారణాలతో సీజన్ 10 రద్దు చేసుకుంటున్నట్లు ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ 2023 అక్టోబర్ 27న నాటి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. దీంతో ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎంఎయూడీ మధ్య 2023 అక్టోబర్ 30న కొత్త అగ్రిమెంట్ జరిగింది.ఈవెంట్ నిర్వహణ కోసం రూ.90 కోట్లు ఎంఎయూడీ ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. ఈ క్రమంలోనే అక్టోబర్ 10న అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి, డిసెంబర్ 4 వరకు కొనసాగింది. అక్టోబర్ 3న ఫస్ట్ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.22 కోట్ల 69 లక్షల 63 వేల 125 , అక్టోబర్ 11న రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ. 23 కోట్ల లక్షా 97 వేల 500 రిలీజ్‌చేయగా.. హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి యూకేలోని ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ అకౌంట్‌కు అక్టోబర్11న ట్రాన్స్‌ఫర్ అయ్యాయి.

ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగానే రూ. 45.71 కోట్లను ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు హెచ్ఎండీఏ అకౌంట్ నుంచి యూకేకు డబ్బులు బదిలీ అయ్యాయి. ఆర్బీఐకి సమాచారం లేకుండా విదేశాలకు ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ కావడం వల్ల ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు హెచ్ఎండీఏ ఫైన్‌రూపంలో రూ. 8 కోట్ల 6 లక్షల 75 వేల 404 చెల్లించాల్సి వచ్చింది. దీంతోపాటు వివిధ ఫీజుల రూపంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్(ఎఫ్ఐఏ), ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎంఐ)కి రూ. కోటి 10 లక్షల 51 వేల 14 ను హెచ్ఎండీఏ చెల్లించింది.ఇలా సీజన్ 10 కోసం మొత్తం రూ. 54 కోట్ల 88లక్షల 87 వేల 43ను హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది. ఆర్బీఐకి సమాచారం ఇవ్వకుండా, అదీ ఎన్నికల కోడ్ ఉన్న టైమ్‌లో యూకేకు మనీ ట్రాన్స్‌ఫర్ కావడం వెనుక స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. మనీలాండరింగ్ కావడంతో ఈడీ కూడా రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నది.

# 10 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న గూగుల్ సుందర్ పిచాయ్




**హైదరాబాద్ పెన్ పవర్:**గ్లోబల్ టెక్ జెయింట్ గూగుల్ లేఆఫ్స్ ప్రకటించింది.గత కొంతకాలంగా టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల మాట వినిపించనప్పటికీ తాజాగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ శుక్రవారం (డిసెంబర్ 20) నాడు తన సిబ్బందితో కొంతమందిని తొలగిస్తున్నట్లు హింట్ ఇచ్చారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తన ఉద్యోగుల్లో 10శాతం మందిని తొలగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజర్, డైరెక్టర్ , వైస్ ప్రెసిడెంట్ వంటి కీలక స్థానాల్లో ఉన్న ఉద్యోగులపై కోతలు ఉంటాయని బుధవారం జరిగిన గూగుల్ సర్వసభ్య సమావేశంలో పిచాయ్ సూచించినట్లు తెలుస్తోంది. గూగుల్ ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. మేనేజర్, డైరెక్టర్ , వైస్ ప్రెసిడెంట్ వంటి కీలక స్థానాలనుంచి పోజిషన్లు తగ్గించబడవచ్చు లేదా మరికొందరు ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పోటీని ఎదుర్కొనేందుకు, లాంటి ప్రత్యర్థుల్లో వేగవంతమైన మార్పులు గూగుల్ సెర్చింగ్ కు గట్టి పోటీ ఉన్న క్రమంలో ఉద్యోగుల్లో ఈ మార్పులు ఉండవచ్చని గూగుల్ ప్రతినిధి చెప్పారు. గూగుల్ గతేడాది ఆదాయంలో అత్యధికంగా 57 శాతం వాటా గూగుల్ సెర్చ్ ఇంజిన్ దే. మరోవైపు గూగుల్ కొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూనే ఉంది. తాజాగా డిసెంబర్ ప్రారంభంలో జెమిని 2.0 లేటెస్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ప్రారంభించింది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, నిర్ణయాలు తీసుకునేవిధంగా రూ ఈ కొత్త మోడల్ %ూ×% ని రూపొందించారు. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చరిత్రలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పిచాయ్ చెబుతున్నారు. 2022 సెప్టెంబర్ నుంచి లేఆఫ్స్ పరంపర కొనసాగిస్తోంది..కంపెనీ నిర్వహణ, కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకోవడడం, ఇతర పోటీదారులను ఎదుర్కోవడం వంటి కారణాలతో కంపెనీ వర్క్ ఫోర్స్ లో కొంత తగ్గిస్తూ వస్తోంది. 2023లో అత్యధికంగా 12వేలమంది ఉద్యోగులు అంటే కంపెనీ వర్క్ ఫోర్స్ లో 6.4 శాతం తొలగించింది. 2024జనవరిలో దాని గ్లోబల్ అడ్వర్టైజ్‌మెంట్ల బృందం నుంచి కొన్ని వందల పొజిషన్లు తొలగించడం, జూన్‌లో దాని క్లౌడ్ యూనిట్‌లో మరో 100 ఉద్యోగాలను తొలగించడంతో సహా ఈ ఏడాది తొలగింపుల్లో ఇది నాల్గవది.

# అమెరికా 'షట్ డౌన్' తప్పేలా లేదంటున్న నిపుణులు

- ప్రతినిధుల సభలో కీలక బిల్లుకు తిరస్కరణ
- డెమోక్రాట్లకు 38 మంది రిపబ్లికన్ సభ్యుల మద్దతు
- ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించిన బిల్లుపై వ్యతిరేకత
- శుక్రవారం రాత్రిలోగా ఆమోదం లభించకుంటే షట్ డౌన్ తప్పని పరిస్థితి




**హైదరాబాద్ పెన్ పవర్:**అగ్రరాజ్యం అమెరికా షట్ డౌన్ ముప్పు ఎదుర్కొంటోంది. కీలకమైన బిల్లును ప్రతినిధుల సభ తిరస్కరించడంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి నెలకొంది. శుక్రవారం రాత్రిలోగా బిల్లుకు ఆమోదం లభించకుంటే షట్ డౌన్ తప్పదని అమెరికా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యంతరం చెప్పారు. పలు డిమాండ్లతో సవరణలు ప్రతిపాదించారు. రెండేళ్ల పాటు రుణాలపై సీలింగ్ ను సస్పెండ్ చేయడం సహా ట్రంప్ చేసిన పలు డిమాండ్లను చేర్చి మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా ప్రతినిధుల సభ స్పీకర్ కొత్త బిల్లును ప్రవేశ పెట్టారు. దీంతో బిల్లుకు మద్దతు తెలుపుతూ ట్రంప్ ఓటేశారు. మద్దతుగా ఓటేయాలంటూ రిపబ్లికన్లకు పిలుపునిచ్చారు.

అయితే, ఈ కొత్త బిల్లును డెమోక్రాట్లు తిరస్కరించారు. ప్రతినిధుల సభలో బిల్లుపై ఓటింగ్ నిర్వహించగా.. 235- 174 తేడాతో సభ తిరస్కరించింది. డెమోక్రాట్లకు ఏకంగా 38 మంది రిపబ్లికన్ సభ్యులు మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. సెనేట్ లో కూడా డెమోక్రాట్ల పట్టు కొనసాగుతుండడంతో కీలకమైన ఈ బిల్లుకు ఆమోదం లభించడం క్లిష్టంగా మారింది. శుక్రవారం రాత్రిలోగా ప్రభుత్వానికి నిధులు సమకూర్చడంలో కాంగ్రెస్ విఫలమైతే అమెరికా ప్రభుత్వం షట్ డౌన్ ఎదుర్కొంటుందని నిపుణులు చెబుతున్నారు. షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమని, ట్రంప్ హయాంలో దాదాపు 35 రోజుల పాటు కొనసాగిందని వివరించారు. అమెరికా చరిత్రలోనే ఇది సుదీర్ఘమైన షట్‌డౌన్ అని వివరించారు.

షట్ డౌన్ వల్ల ఎదురయ్యే సమస్యలు..

షట్ డౌన్ వల్ల లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు నిలిచిపోతాయి. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో దాదాపు 8,75,000 మంది పనులు స్తంభించిపోతాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి విభాగాల్లోని మరో 14 లక్షల మంది మాత్రం అత్యవసర సేవలు కొనసాగించాల్సిందే. అత్యవసర విభాగాలకు చెందిన ఉద్యోగుల సేవలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం వారికి జీతాలు చెల్లించబోదని, షట్ డౌన్ ముగిసాకే జీతాలు చెల్లిస్తుందని నిపుణులు తెలిపారు. ఈ చెల్లింపులపై ఎలాంటి హామీ ఉండకపోవడంతో ఉద్యోగులకు ఆందోళన తప్పదని చెప్పారు. సోషల్ సెక్యూరిటీ, మెడికేర్ లబ్ధిదారులపై షట్ డౌన్ ప్రభావం ఉండదని, అయితే, సోషల్ సెక్యూరిటీ ఆఫీస్‌ల ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయని అన్నారు. నేషనల్ పార్క్ సర్వీసులు మూతపడతాయని నిపుణులు చెబుతున్నారు.

## కరీంనగర్లో దారుణం: లా కాలేజీ విద్యార్థినిపై లైంగిక వేధింపులు..




**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్లో దారుణం చోటు చేసుకుంది.. ఓ ప్రైవేటు లా కాలేజీలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు అదే కాలేజీలో పనిచేసే వెంకటేశ్వర్లు అనే నాన్ టీచింగ్ స్టాఫ్. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. కళాశాలలో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ కొలిపాక వెంకటేశ్వర్లు తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేసింది విద్యార్థిని.ఈ ఘటనపై దర్యాప్తు జరిపి నివేదిక అందించాలంటూ డిసెంబర్ 11న ఆదేశాలు జారీ చేసింది ఎస్సీ కమీషన్. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కొత్తపల్లి పోలీసులు.తన పట్ల వెంకటేశ్వర్లు వ్యవరిస్తున్న తీరును ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొంది బాధితురాలు.

ఈ ఘటనను పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో తాను జాతీయ ఎస్సీ కమిషన్ కు వెళ్లాల్సి వచ్చిందని తెలిపింది విద్యార్థిని.లైంగిక వేధింపులు తన ఒక్కదానికే పరిమితం కాలేదని.. చాలామంది విద్యార్థినులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు లేఖలో పేర్కొంది విద్యార్థిని.

## జలమండలి స్థలం కబ్జా

### అధికారులు సీరియస్

**హైదరాబాద్ పెన్ పవర్:**బంజారా హిల్స్ లో జలమండలి స్థలం కబ్జా వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. సుమారు 200 కోట్ల స్థలం ప్రైవేటు వ్యక్తులు అక్రమిస్తే ఏం చేస్తున్నారు అంటూ ప్రభుత్వ పెద్దలు మండిపడ్డారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈ డీ మిట్టల్ రంగంలోకి దిగారు. స్థలంలో ఆక్రమణలను పరిశీలించారు. ఫెన్సింగ్ వేసి స్థలంలో పనులు చేస్తుంటే ఏం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

## బంగారం వ్యాపారస్థులకు కుచ్చు టోపి

**హైదరాబాద్ పెన్ పవర్:**గోల్డ్ షాప్ యజమాని మహబూబ్ బాషా, బంగారు వ్యాపారస్తులకు 60 లక్షలు కుచ్చు టోపీ పెట్టిన వైనం బయటపడింది. పోరుమామిళ్లలో పట్టణం లోని వసీం జ్యువెలర్స్ యజమాని మెహబూబ్ భాష తన భార్య హర్షత్ ఉన్నీషా 60 లక్షలు విలువచేసే వెండి బంగారు ప్రొద్దుటూరు, చాగలమర్రి, బద్వేల్ , మైదుకూరు, మరియు తదితర 12 మంది వద్ద బంగారు వెండి కొనుగోలు చేసి వ్యాపార

స్తులకు కుచ్చుటోపి పెట్టి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరుకు చెందిన గోల్డ్ షాప్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ప్రొద్దుటూరు కు చెందిన కొంతమంది వ్యాపారస్తులు దగ్గర గోల్డ్, వెండి తీసుకొని వచ్చి అమ్ముకొని ప్రతి నెల తిరిగి కొంత కొంత డబ్బు చెల్లించేవాడని నెల క్రితం ప్లాన్ ప్రకారం షాపు యజమాని సుమారు 60 లక్షలు విలువచేసే బంగారుతో వెండితో పరారు కావడంతో ప్రొద్దుటూరుకి చెందిన గోల్డ్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఎన్ హెచ్ఆర్సీ చైర్మన్ గా జస్టిస్ డీవై చంద్రచూడ్ అంటూ వార్తలు... అందులో నిజమెంత?



హైదరాబాద్ పెన్ పవర్:భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇటీవల పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆయనకు కేంద్రం కీలక పదవి అప్పగిస్తోందని, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గా ఆయన పేరు పరిశీలనలో ఉందని వార్తలు వచ్చాయి. దీనిపై జస్టిస్ డీవై చంద్రచూడ్ స్వయంగా స్పందించారు.
ఈ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి మరో పదవి స్వీకరించే ఆలోచన లేదని, విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో కలిసి హాయిగా ఆస్వాదిస్తున్నానని వెల్లడించారు. తనను ఎన్ హెచ్ఆర్సీ కమిషన్ చైర్మన్ గా నియమిస్తున్నారంటూ వస్తున్న వార్తలు నమ్మవద్దని పేర్కొన్నారు. గత కొంతకాలంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా ఎన్ హెచ్ఆర్సీ చైర్మన్ గా ఈ ఏడాది వేసవిలో పదవీ విరమణ చేశారు. దాంతో జూన్ 1 నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో, ఆ కీలక పదవికి జస్టిస్ చంద్రచూడ్ పేరును కేంద్రం పరిశీలిస్తోందంటూ వార్తలు వచ్చాయి.

## అసెంబ్లీలో ఒక్క మంత్రి కూడా ఎందుకు లేరు

హైదరాబాద్ పెన్ పవర్:శుక్రవారం నాడు సభలో ఒక్క మంత్రి కూడా ఎందుకు లేరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు ప్రశ్నించారు. అసెంబ్లీ అంటే మంత్రులకు ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్పై చర్చకు స్పష్టమైన హామీ ఇస్తేనే తాము సభ సాఫీగా జరగడానికి సహకరిస్తామని అన్నారు. ఒక సభ్యునిపై కేసు పెట్టారని.. సభ నడుస్తున్నప్పుడు ఆ సభ్యునికి వాస్తవం చెప్పుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. కేటీఆర్పై పెట్టింది ముమ్మాటికీ అక్రమ కేసే అని హరీష్రావు అన్నారు.

## సభా సమయాన్ని వృథా చేయడం సరికాదు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

హైదరాబాద్ పెన్ పవర్:సభా సమయాన్ని వృథా చేయడం సరికాదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. సభలో ఒక్క మంత్రి కూడా లేరని హరీష్రావు వ్యాఖ్యలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడారు. కొందరు మంత్రులుశాసనమండలిలో ఉన్నారని చెప్పారు. భూభారతి బిల్లుపై చర్చ పూర్తి కానివ్వాలని అన్నారు. బిల్లుపై చర్చ పూర్తయిన తర్వాత సభ్యులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒక సభ్యుని కోసం సభా సమయాన్నివృథా చేయడం సరికాదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.

## ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంగారంలో భారతీయ మహిళల వద్ద ఎంత ఉందో తెలిస్తే షాకవ్వాల్సిందే..!



హైదరాబాద్ పెన్ పవర్:బంగారం భారతదేశంలో చాలా కాలంగా సంపద, సంప్రదాయం, సాంస్కృతిక ప్రాముఖ్యతకు చిహ్నంగా ఉంది. . ఇది భారతీయ వేడుకలలో ముఖ్యంగా వివాహాలలో అగ్ర స్థానాన్ని కలిగి ఉంది. బంగారం బహుమతి లేకుండా ఏ భారతీయ వివాహమూ పూర్తి కాదు. ఇక బంగారం అంటే మహిళలకు ఎంతో ప్రీతి. ముఖ్యంగా భారతీయ మహిళలు పసిడి కొనడంలో ముందుంటారు. అదే ఇప్పుడు భారతీయ మహిళలను బంగారం నిల్వల విషయంలో అగ్రస్థానంలో నిలిపింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం భారతీయ మహిళలు దాదాపు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నారు. ఇది ప్రపంచంలోని మొత్తం బంగారు నిల్వలలో 11 శాతానికి సమానం అని గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది.భారతీయ మహిళల వద్ద ఉన్న మొత్తం పసిడి మొదటి ఐదు దేశాల సంయుక్త బంగారు నిల్వల కంటే అధికంగా ఉండడం గమనార్హం. అమెరికా (8,000 టన్నులు), జర్మనీ (3,300 టన్నులు), ఇటలీ (2,450 టన్నులు), ఫ్రాన్స్ (2,400 టన్నులు), రష్యా 1,900 టన్నులు) పసిడి నిల్వలను కలిగి ఉన్నాయి. అలాగే ఆక్స్‌ఫర్డ్ గోల్డ్ గ్రూప్ నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు ప్రపంచంలోని మొత్తం బంగారంలో 11 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇది అమెరికా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), స్విట్జర్లాండ్, జర్మనీల సంయుక్త నిల్వల కంటే ఎక్కువ.ఇక భారతదేశంలోని మొత్తం బంగారంలో 40 శాతం వరకు దక్షిణ ప్రాంతంలోని మహిళల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. అందులోనూ తమిళనాడు వద్దే 28 శాతం పసిడి ఉంది. కాగా, వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ 2020-21 నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు 21,000 నుంచి 23,000 టన్నుల బంగారం కలిగి ఉన్నాయని పేర్కొంది. 2023 నాటికి ఈ సంఖ్య సుమారుగా 24,000 నుంచి 25,000 టన్నులకు చేరింది. ఇది భారతదేశ జీడీపీలో 40 శాతం వాటాను కవర్ చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు చేయూత ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇక భారతదేశంలోని ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం వివాహిత మహిళలు 500 గ్రాముల వరకు బంగారం కలిగి ఉండొచ్చు. అలాగే అవివాహిత మహిళలు 250 గ్రాముల వరకు, పురుషులు 100 గ్రాముల వరకు మాత్రమే బంగారాన్ని కలిగి ఉండటానికి అనుమతి ఉన్న విషయం తెలిసిందే.

## ఫార్ములా ఈ రేసింగ్ కేసులో 600 కోట్ల అగ్రిమెంట్.. కేటీఆర్ ఆదేశాల మేరకే..






హైదరాబాద్ పెన్ పవర్:ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేసిన డబ్బుకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నిధుల మళ్లింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హెచ్ఎండీఏ, మున్సిపల్ కమిషనర్ అంతర్గత విచారణ జరిపారు. గతంలో జరిగిన అగ్రిమెంట్స్‌ను పరిశీలించారు.
ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కి నోటీసులు జారీ చేశారు. 2023 అక్టోబర్ 30న చేసుకున్న అగ్రిమెంట్ కుట్రపూరితమని తేల్చారు. ఫార్ములా ఈ%-% కార్ రేస్ కోసం మూడేండ్లకు గాను మొత్తం రూ.600 కోట్లు అగ్రిమెంట్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఆధారాలు సేకరించారు. అనధికారికంగా రూ.46 కోట్లు ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు **చెల్లించినట్లు గుర్తించారు.**

**కేటీఆర్ ఆదేశాల మేరకే:**
హెచ్ఎండీఏ బోర్డు నిధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి జనవరి 6న ఐఏఎస్ అధికారి అర్విండ్ కుమార్‌కు మెమో జారీ చేసింది. దీనికి వివరణ ఇస్తూ జనవరి 24న ఆయన సీఎస్‌కు ఎక్స్‌ప్లనేషన్ లెటర్ రాశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎక్స్ నెక్స్ట్ జెన్ సహా ఎంఏయూడీ ఒప్పందాలు, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసిన వివరాలను వెల్లడించారు. అప్పటి మున్సిపల్ మినిస్టర్ కేటీఆర్ ఆదేశాల మేరకే హెచ్ఎండీఏ బోర్డు నిధులను ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు చెల్లించినట్లు వివరించారు.
అక్టోబర్ 18న ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో రంగంలోకి దిగిన ఏసీబీ.. అవినీతికి సంబంధించి పక్కా ఆధారాలు సేకరించింది. కేటీఆర్ చుట్టే ఈ వ్యవహారం నడవడం.. ఆయన ఎమ్మెల్యే కావడంతో.. ఆయనను విచారించేందుకు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతివ్వాలని కోరుతూ ప్రభుత్వం గవర్నర్ కు లెటర్ రాయగా.. ఇటీవలే అనుమతి లేఖను సీఎస్‌కు గవర్నర్ పంపారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని మంగళవారం సీఎస్ నుంచి ఏసీబీకి ఆదేశాలు అందాయి. ఇందులో భాగంగానే దాన కిశోర్ బుధవారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు.

# హైకోర్టులో కేటీఆర్ తరపున వాదనలు వినిపిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదిస్తున్నారు.

రాజకీయ కక్షతోనే కేటీఆర్ పై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కోర్టుకు సుందరం తెలిపారు. నిధుల చెల్లింపులతో కేటీఆర్ లబ్ధి పొందినట్టు ఎఫ్ఐఆర్ లో ఎందుకు లేదని ప్రశ్నించారు. కేటీఆర్ పై పెట్టిన కేసులో సీపీ యాక్ట్ వర్తించదని చెప్పారు. అగ్రిమెంట్ జరిగిన 14 నెలల తర్వాత ఇప్పుడు కేసు పెట్టారని తెలిపారు. రేస్ కు సంబంధించి సీజన్-9కి అగ్రిమెంట్ కుదిరిందని... సీజన్-10కి అగ్రిమెంట్ అవసరం లేదని చెప్పారు. రేస్ నిర్వాహకులకు నిధులు పంపిస్తే... కేటీఆర్ పై కేసు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఎఫ్ఈఓ (ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్) సంస్థకు రెండు విడతలుగా నిధులు చెల్లించారని... మూడో విడత చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్ఈవో లేఖ రాసిందని... అయితే, నిధులు చెల్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరాకరించిందని తెలిపారు. ఎన్నికల నిబంధనను ఉల్లంఘించినట్టైతే ఈసీకి ఫిర్యాదు చేయాలని... ఏసీబీ ఎందుకు కేసు నమోదు చేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాది ప్రశ్నించారు.

## ఆ ప్రచారం నిరాధారం.. టాటా గ్రూప్ కీలక ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ కాఫీ చైన్ 'స్టార్‌బక్స్' భారత మార్కెట్ నుంచి నిష్క్రమించబోతోందంటూ కొన్ని రోజులుగా వెలువడుతున్న మీడియా కథనాలపై టాటా గ్రూపు సంస్థ 'టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్' క్లారిటీ ఇచ్చింది. స్టార్‌బక్స్‌పై జరుగుతున్న ప్రచారం నిరాధారమని కొట్టిపారేసింది.

ఊహాగానాలను ఖండించింది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా, బీఎస్ఈ లిమిటెడ్, కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు గురువారం నాడు లేఖ రాసింది. జరుగుతున్న ప్రచారాలను అంశాల వారీగా ఖండించింది.

కాగా, అధిక నిర్వహణ వ్యయాలు, తక్కువ లాభాల కారణంగా భారత్‌లో స్టార్‌బక్స్ తన కార్యకలాపాలను మూసివేయవచ్చంటూ ప్రచారం జరుగుతోంది. 'ధర ఎక్కువ, రుచి తక్కువ, అందుకే నష్టాలు పెరుగుతున్నాయి' అంటూ కథనాలు వెలువడుతున్నాయి. దీంతో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ రంగంలోకి దిగి ప్రకటన చేసింది.

టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌తో జాయింట్ వెంచర్ ద్వారా అక్టోబర్ 2012లో స్టార్‌బక్స్ భారత్‌లో తన వ్యాపారాన్ని మొదలుపెట్టింది.

## 2025 ఏడాదికి గాను అమెరికన్ల టాప్ రిజల్యూషన్ ఇదే..!

- **2025 కోసం అమెరికన్లు తీసుకునే తీర్మానాల విషయమై 'స్టాటిస్టా' సర్వే**
- **ఎక్కువ డబ్బు ఆదా చేయాలనే రిజల్యూషన్ కు టాప్ ప్లేస్**
- **ప్రతి ఐదుగురు అమెరికన్లలో ఒకరు ఆర్థిక లక్ష్యానికి కట్టుబడి ఉన్నారన్న సర్వే**
- **ఆ తర్వాతి స్థానంలో ఆరోగ్యకరమైన ఆహారం, ఎక్కువ వ్యాయామం చేయడం, బరువు తగ్గడం తీర్మానాలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్త ఏడాదికి చాలా మంది కొన్ని అలవాట్లకు ముగింపు పలకాలని, కొన్ని మంచి పనులు చేయాలని తీర్మానాలు చేసుకోవడం కామన్. ఈ నేపథ్యంలోనే 'స్టాటిస్టా' సంస్థ 2025 ఏడాదికి గాను అమెరికన్లు తీసుకునే రిజల్యూషన్‌ల విషయమై సర్వే నిర్వహించింది. అందులో ఎక్కువ డబ్బు ఆదా చేయాలనే రిజల్యూషన్ టాప్‌లో నిలిచినట్లు సర్వే పేర్కొంది.

ఈ సర్వే ప్రకారం ప్రతి ఐదుగురు అమెరికన్లలో ఒకరు ఆర్థిక లక్ష్యానికి కట్టుబడి ఉన్నారని తెలిసింది. ఆ తర్వాతి స్థానంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ఎక్కువ వ్యాయామం చేయడం, బరువు తగ్గడం వంటి తీర్మానాలు ఉన్నాయి. ఇక ప్రతి పది మందిలో నలుగురు అమెరికన్లు వచ్చే సంవత్సరానికి ఎటువంటి తీర్మానాలను ప్లాన్ చేసుకోలేదని చెప్పారు.

## వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ

**హైదరాబాద్ పెన్ పవర్:**వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ ప్రారంభమయింది. పోలీసు విచారణకు వైఎస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. మనోహర్ రెడ్డిని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ విచారించారు. ఇటీవలే ఈ కేసులో ఏడుగురిని పులివెందుల డీఎస్పీ ప్రశ్నించారు. కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు సునీత, రాజశేఖర్ రెడ్డి, రాంసింగ్ పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

## హోటళ్లపై ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ దాడులు

**కాలం చెల్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు గుర్తింపు**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ అధికారులు సికింద్రాబాద్ పరిధిలోని మూడు హోటళ్లపై దాడులు నిర్వహించారు. గోల్డెన్ డ్రాగన్, సర్వి రెస్టారెంట్, చిల్లీస్ రెస్టారెంట్ల పై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయించడంతో పాటు వంటశాలలో అపరిశుభ్రమైన వాతావరణం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చిల్లీస్ రెస్టారెంట్ లో వంటశాలలో బొద్దింకలు తిరుగుతున్నట్లు ఆహార పదార్థాలు, వ్యర్థాలు నేలపై అంటుకుని జారుతున్నట్లు తెలిపారు. వంట గదిలో కాలువలతో పాటు ఆహార వ్యర్థాలతో మూసుకుపోయినట్లు పేర్కొన్నారు. రిఫ్రిజిరేటర్లు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు అందులో మాంసాన్ని నిల్వ ఉంచుతున్నట్లు గుర్తించారు. వంటశాలలో పనిచేసే కార్మికులు ఎలాంటి శుభ్రత పాటించడం లేదని అన్నారు.సర్వి బేకరీలో లేబుల్ లేకుండా బిస్కెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు, కేక్లా తయారీకి ఉపయోగించే కంటైనర్లు పూర్తిగా తుప్పుపట్టిన స్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడు రెస్టారెంట్లపై కేసు నమోదు చేసినట్లు ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ అధికారుల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

## రేవంత్ కు బుద్ధి చెప్పాలి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్ పెన్ పవర్:**మండలిలో ప్రజాసమస్యలపై పోరాడుతున్నం. సమస్యలను పక్కనపెట్టి బిల్లులు ఆమోదించుకుంటున్నారని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. లగచర్ల రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారు. కేటీఆర్ పై అక్రమ కేసులుపెట్టడం ప్రభుత్వ కుట్రలో భాగం. గిరిజన లగచర్ల రైతులకు అండగా నిలిచినందుకే కేటీఆర్ పై కేసులు. లంబాడీలు గిరిజనులు ప్రభుత్వం కుట్రలను తిప్పికొడుదాం. రేవంత్ రెడ్డికి బుద్ధి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు....

## ఏఐఎస్ఎఫ్ నేతల అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి జరిగింది. ఏఐఎస్ఎఫ్ నాయకులను సుమారు 50 మంది పైగా పోలీసులు అరెస్ట్ చేసి అంబర్పేట మరియు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు.

మతతత్వ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు...

ప్రజా ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ కుప్పకూలింది ఎమ్మెల్యే మల్లారెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా ఏర్పాటయ్యాక ప్రజల్లో భయాందోళన మొదలై రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రమంటే ప్రపంచమంతా మారుమోగిపోయింది. హైడ్రా వచ్చాక అంతా కుప్పకూలింది. హైడ్రా ఏం తప్పు చేయలేదు కానీ నగరానికి దిష్టి తగిలింది. శనివారం పొద్దున్నే వెళ్లి ఇళ్లు కూలగొట్టాల్సిన అవసరం ఏముంది? ఇంకా నాలుగేళ్లు ఉందిగా. నెమ్మదిగా చేసుకుంటూ వెళ్లండి' అని అసెంబ్లీలో వ్యాఖ్యా నించారు.

## కోతుల దాడిలో తీవ్ర గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** కోతుల దాడిలో మహిళ తీవ్రంగా గాయపడిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వాసులు ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మీదుగా వరంగల్ వెళుతుండగా కొత్తగూడ మండలం గాదేవాగు దగ్గర కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఒక్కసారిగా బైక్ బ్రేక్ వేయడంతో మద్దెల నాగమణి వెనుక వైపు తిరిగి పడటంతో తలకు గాయం అయి తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చి మహిళను అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మండలంలోని కోతుల బెడద రోజు రోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి ప్రవేశిస్తున్నాయి. గ్రామాలను కోతుల ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ వాహన దారుల పై దాడులు చేసి వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. పంట పొలాలకు నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టాలను తెచ్చి పెడుతున్నాయి అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం శుక్రవారం డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ శాంతి భద్రతులకు విఘాతం కలిగించే విధంగా ప్రసంగించినందుకు వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ, ఎస్సీ సెల్ నాయకులు కాసిపేట బాపు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, నాయకులు రోడ్డ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పొగతో విద్యార్థుల అవస్థలు

**హైదరాబాద్ పెన్ పవర్:** జగిత్యాల న్యాక్ కేంద్రం సమీపంలో పట్టణం నుంచి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు పొగతో విద్యార్థులు నూకపల్లి సమీపంలోని డంపింగ్ యార్డు తో అవస్థలు పడుతున్నారు. జగిత్యాల పట్టణం నుంచి సేకరించే చెత్తను నూకపల్లి సమీపంలోని డంపింగ్ యార్డులో వేస్తున్నారు. చెత్త నుంచి ఎరువును తయారు చేయాల్సి ఉండగా కాల్చుతుండగా పొగతో సమీప ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. న్యాక్ కేంద్రంలో 100 మంది విద్యార్థులు శిక్షణ పొందుతుండగా పొగతో ఇబ్బంది పడుతున్నారు.. రెండు రోజుల కిందట ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. చెత్తను కాల్చకుండా ఎరువు తయారు చేయాలని వెంటనే ధీనిపై చర్యలు తీసుకోవాలి అని అధికారులని సమీప ప్రజలు మరియు విద్యార్థులు కోరుతున్నారు.

# రణరంగంగా మారిన అసెంబ్లీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ఆరో రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. వాయిదా తీర్మానంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు పట్టుపట్టారు . ఈ ఫార్ములా కార్ రేసింగ్పై చర్చ కోసం బీఆర్ఎస్ నేతలు వాయిదా తీర్మానం ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై అక్రమ కేసు పెట్టారంటూ నల్ల బ్యాడ్జీలతో మండలికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వచ్చారు. సభలో ఫార్ములా– ఈ అంశంపైన వెంటనే సభలో చర్చకు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు, ఫ్లకార్డ్లతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. 420కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలను ప్రశ్నించినందుకే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. ఫార్ములా– ఈ పైన కేసు అక్రమం అంటూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీ రణరంగంగా మారింది.
సభలో తమకు కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. దళిత ఎమ్మెల్యేలకు చెప్పు చూపించారని మండిపడ్డారు. షాద్నగర్ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. దీంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. స్పీకర్ పోడియం వైపు బీఆర్ఎస్ సభ్యులు దూసుకెళ్లారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు వాటర్ బాటిల్స్, పేపర్లు విసురుకున్నారు. ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకొంది. దాంతో సభను 15 నిమిషాల పాటు అసెంబ్లీ స్పీకర్ వాయిదా వేశారు. స్పీకర్పై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేపర్ల కట్ట విసిరారని కాంగ్రెస్ సభ్యులు అంటున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా పేపర్లు చింపి విసిరేశారు. స్పీకర్ పోడియం మెట్లపైకి హరీశ్రావు వెళ్లారు. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేల వైపుకు దూసుకురావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేయి చూపించి హెచ్చరించారు. షాద్నగర్ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళిత స్పీకర్ను అవమానించేలా సభలో వ్యవహరించారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటున్నారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత

**హైదరాబాద్ పెన్ పవర్:**
వన మహోత్సవం -2024 కార్యక్రమంలో భాగంగా బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ వెనుక భాగం లో గల లింక్ రోడ్డు ప్రాంతంలో పెద్దయెత్తున చేపట్టే ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ,అటవీ శాఖ అధికారులు,ఇతర అధికారులు పాల్గోన్నారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుంది. యావత్ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి పౌరుడు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సంకల్పం తీసుకోవాలి. రాబోయే కాలంలో హైదరాబాద్ ను కాలుష్యం నుండి రక్షించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు.
దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడింది ..వలస పోయి వేరే దగ్గర బతుకే పరిస్థితి ఉంది. హైదరాబాద్ అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.కాలుష్యాన్ని నివారించడానికి వాహనాలకు ఈవీ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ నగరంలో అన్ని వాహనాలు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఆటోలు ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తాం. కాల పరిమితి పూర్తి చేసుకున్న జీహెచ్ఎంసీ వాడే వాహనాలు స్క్రాప్ కి ఇచ్చి ఈవి వెహికిల్ గా మారుస్తాం. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. చెట్లు చాలా అవసరం సామాజిక బాధ్యత గా రోజు వారి కార్యక్రమాల్లో మొక్కలు నాటడం పెంచడం చేసుకోవాలి. ప్రజలందరికీ విజ్ఞప్తి వాతావరణాన్ని కాపాడడానికి..పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు. .

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పర్చాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లాకలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని,నిర్దేశిత లక్ష్యంలో 67.51% రుణాలు మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించా రు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి, లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.